
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయుచున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కలిగిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.


Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 266 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 8 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 266 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 8 August 2024 PAGES : 8 PRICE : 5/-

## రాజ్యసభ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- 9 రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 స్థానాలకు ఈ ఉప ఎన్నికలు
- అస్సాం, బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల నుంచి 10 మంది సభ్యులు లోక్‌సభకు ఎన్నిక కావడంతో ఉప ఎన్నికలు
- నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27వ తేదీని చివరి తేదీ
- సెప్టెంబర్ 3వ తేదీన ఉదయం పోలింగ్ సాయంత్రం ఫలితాలు




## దేశ వనరులు వృథా అవుతున్నాయి..




- బంగ్లా అల్లర్లపై మాజీ ప్రధాని ఖలీదా జియా ఆవేదన!
- మంగళవారం గృహనిర్బంధం నుంచి విడుదలైన ఖలీదా జియా
- బంగ్లాదేశ్ ఖిలాఫత్ మజ్లిస్ ప్రధాన కార్యదర్శి మౌలానా మమునుల్ హక్‌తో భేటీ
- దేశంలో జరుగుతున్న హింసాకాండపై ఆందోళన

# అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త మద్యం విధానం

- రెవెన్యూ శాఖలో 3 నెలల పాటు రిజిస్ట్రేషన్లు బంద్
- ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ అర్హులు
- క్యూఆర్ కోడ్ తో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు
- మావోయిస్టులపై నిషేధం మరో ఏడాది పొడిగింపు
- నూతన వైద్య కళాశాలలకు అదనంగా 380 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- మంత్రిమండలి సమావేశం నిర్ణయాలు వెల్లడించిన సమాచార శాఖమంత్రి కొలుసు పార్థసారథి
- స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత...
- ఏపీలో సంతానోత్పత్తి రేటుపై క్యాబినెట్ లో చర్చించామని వెల్లడి
- రీసర్వేపై నోట్ సమర్పించిన రెవెన్యూ శాఖ



**అమరావతి**

రాష్ట్రంలో అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త మద్యం విధానాన్ని అమలు చేయాలని ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు కేబినెట్ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మీడియాకు వివరించిన వివరాలు ఇలా.. రాష్ట్రంలోని మత్స్యకారుల జీవనప్రమాణాలు మెరుగుపడాలన్న ఉద్దేశంతో చెరువులను నామమాత్రపు లీజుతో మత్స్యకార సహకార సొసైటీలకు కేటాయించేవారని, కానీ గత ప్రభుత్వం నెల్లూరు జిల్లాలో 25,360 హెక్టార్లలో చేపల చెరువులను బహిరంగ వేలానికి అనుమతి ఇస్తూ రెండు జీవోలు తీసుకువచ్చారని ఆరోపించారు. తద్వారా పేద మత్స్యకారులకు తీవ్ర నష్టం కలుగజేసిందని అన్నారు. దీనిపై మత్స్యకార సంఘాలు, ప్రజా సంఘాలు - మిగతా3లో



తెలంగాణ డ్రైవర్లూ...

## ఏపీ వారిపై కాస్త మానవత్వం చూపండి

- హైదరాబాద్‌లో తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు అడ్డుకుంటున్నారని ఏపీ డ్రైవర్ల ఫిర్యాదు
- అమరావతి పనులు ప్రారంభం కాగానే ఉపాధి మెరుగుపడుతుందన్న పవన్ కల్యాణ్
- అప్పటి వరకు కాస్త ఓపిక పట్టాలని, ఏపీ డ్రైవర్లపై మానవతా దృక్పథంతో ఉండాలని విజ్ఞప్తి

**అమరావతి**

తెలంగాణ డ్రైవర్లూ... ఏపీ వారిపై మానవత్వం చూపండని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాజధాని గడువు తీరగానే హైదరాబాద్‌లో ఉండకూడదంటూ తెలంగాణవారు అడ్డుకుంటున్నట్లుగా తెలిసిందని, ఇది సరికాదన్నారు. ఇది రెండువేల కుటుంబాలకు సంబంధించిన అంశమన్నారు. ఏపీలో రాజధాని పనులు ప్రారంభం కాగానే ఇక్కడి డ్రైవర్లకు ఉపాధి - మిగతా3లో




## ఎస్సార్సీ రిపోర్ట్ రాకముందే జగన్ సెక్యూరిటీ తొలగించారు

- జగన్ భద్రతపై అంబటి రాంబాబు ప్రెస్ మీట్
- అవసరమైనప్పుడు భద్రత పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందన్న అంబటి
- కానీ రాష్ట్రంలో విరుద్ధమైన పరిస్థితులు ఉన్నాయని స్పష్టీకరణ

**అమరావతి**

మాజీ ముఖ్యమంత్రి జగన్ భద్రత అంశంపై వైసీపీ నేత అంబటి రాంబాబు మీడియా సమావేశం నిర్వహించారు. అవసరమైనప్పుడు భద్రత పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అంబటి రాంబాబు అన్నారు. కానీ, ఇవాళ అందుకు విరుద్ధమైన పరిస్థితులు కనిపిస్తున్నాయని, జగన్ అధికారం నుంచి దిగిపోయాక ఆయనపై కక్షగట్టినట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్సార్సీ (సెక్యూరిటీ రివిజన్ కమిటీ) నివేదిక రాకముందే, జగన్ సెక్యూరిటీని ఉపసంహరించుకున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. జగన్ నివాసం గేటు వద్ద ఉన్న సెక్యూరిటీని తీసేశారని, ఆ రోడ్డులోకి విచ్చలవిడిగా అందరినీ అనుమతించారని వివరించారు. కూటమి కార్యకర్తలను పంపించి ఆ గేటు వద్ద గొడవలు చేయించారని, అభాసుపాలుజేసేందుకు అన్యాయంగా ప్రయత్నించారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఆయనను పలుచన - మిగతా3లో

## ఏపీ హోంమంత్రి అనితను కలిసిన వివేకా కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి

- తన తండ్రి హత్య కేసులో న్యాయం చేయాలని అనితను కోరిన సునీత
- 2019 నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాలు వివరించిన వివేకా కుమార్తె
- సునీతకు భరోసా ఇచ్చిన అనిత
- కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐకి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని వెల్లడి





## కోల్‌కతాపై బంగ్లాదేశ్ అశాంతి ప్రభావం

- 15 రోజులుగా వ్యాపారాలు బంద్
- సుమారు 500 మంది వ్యాపారులు నష్టాలను ఎదుర్కొంటున్నారు.
- సాధారణంగా కోల్‌కతాకు వచ్చే చాలా మంది బంగ్లాదేశీయులు నగరంలోని మార్క్విస్ స్ట్రీట్, క్రైడ్ స్ట్రీట్, ఎస్ప్లానేడ్, న్యూమార్కెట్ ప్రాంతాల్లో నివసిస్తుంటారు.
- కోల్‌కతాలోని విదేశీ కరెన్సీ మార్పిడి కేంద్రాలు, ట్రావెల్ ఏజెన్సీల దారుణ పరిస్థితి

## నెలలో ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలి




- తన సతీమణి భువనేశ్వరికి చీరలు కొన్న సీఎం చంద్రబాబు
- చట్టసభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తాం
- జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం
- ఇంటికి వెళ్తూ ప్రకాశం బ్యారేజీని పరిశీలించిన చంద్రబాబు

**విజయవాడ**

చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేనేతకారులకు ఇచ్చిన అన్ని పథకాలనూ వైకాపా సర్కారు రద్దు చేసిందని మండిపడ్డారు. కార్మికుల ఆదాయం పెరిగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్టాళ్లలో ఉత్పత్తులు పరిశీలించి చేనేత కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తన సతీవ ణి భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేశారు. - మిగతా3లో

# అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త మద్యం విధానం

-మొదటిపేజీ తరువాయి

కోర్టులకు కూడా వెళ్లాయని తెలిపారు.

ఇప్పుడు ఆ రెండు జీవోలను రద్దు చేయాలని క్యాబినెట్ భేటీలో నిర్ణయించామని, గతంలో ఉన్న మాదిరే మత్స్యకార సహకార సొసైటీలకు నామమాత్రపు లీజుతో కేటాయిస్తామని మంత్రి పార్థసారథి వివరించారు. ఇక, దేశంలో సంతాన సాఫల్య రేటు తగ్గిపోతోందని చాలా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని, ప్రపంచ గణాంకాలను, జాతీయ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటే ఏపీలో సంతాన సామర్థ్య రేటు తక్కువగా ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. "జాతీయ స్థాయిలో సంతానోత్పత్తి సామర్థ్య రేటు 2.1 గా ఉంటే, అది ఏపీలో 1.5గా ఉంది. ఈ పరిస్థితుల్లో జనాభా నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఏపీలో యువ జనాభా తగ్గిపోయే ప్రమాదం నెలకొంది. ఈ సమస్య అంతర్జాతీయంగా కూడా ఉంది. కొన్ని దేశాలు వయోవృద్ధులతో నిండిపోయి ఓల్డ్ ఏజ్ హోమ్స్ గా మారిపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గిపోతోందన్న గణాంకాలను కూడా నేటి క్యాబినెట్ సమావేశంలో చర్చించాం. దీనిపై విస్తృతస్థాయిలో చర్చించాల్సిన అవసరం ఉందని గుర్తించాం. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం కలిగి ఉన్న వారు మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనరాదని గతంలో చేసిన చట్ట సవరణల రద్దుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో కూడా ఇటువంటి నిబంధనే ఉంది. దీన్ని కూడా ఎత్తివేసేందుకు నిర్ణయించాం" అని వివరించారు. నేటి క్యాబినెట్ సమావేశంలో భూముల రీసర్వేపై రెవెన్యూ శాఖ నోట్ సమర్పించింది. రీ సర్వే వల్ల ఉత్పన్నమైన వివాదాలపై మంత్రివర్గం చర్చించింది. జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వే రాళ్లను ఏం చేయాలనే అంశంపై చర్చించారు. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించాలని మంత్రులు సూచించారు. బొమ్మల పిచ్చితో గత ముఖ్యమంత్రి రూ.700 కోట్లు దుబారా చేశారని మంత్రులు విమర్శించారు. రీసర్వేతో భూ యజమానుల్లో ఆందోళనలు పెరిగి, గ్రామాల్లో వివాదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. ఇక, జగన్ బొమ్మతో ఉన్న పట్టాదార్ పాస్ బుక్ లను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. మావోయిస్టుల అంశంపైనా క్యాబినెట్ చర్చించింది. మావోయిస్టులపై ఉన్న నిషేధాన్ని మరో ఏడాది పొడిగిస్తూ క్యాబినెట్ తీర్మానం



చేసింది. గత వైసీపీ ప్రభుత్వం అనుసరించిన మద్యం విధానం కూడా నేటి సమావేశంలో చర్చకు వచ్చింది. అక్రమాలకు అవకాశం లేని రీతిలో ఎక్సైజ్ విధానంలో మార్పులు, చేర్పులపై చర్చించారు.

మావోయిస్టు, రివల్యూషనరీ డెమొక్రటిక్ ఫ్రంట్ సంస్థలపై ప్రస్తుతం ఉన్న నిషేధాన్ని మరో ఏడాది పాటు పొడిగించేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయడం, సభ్యులుగా కొనసాగడాన్ని నిషేధిస్తూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం %-% 1955 మరియు ఆంధ్రప్రదేశ్ మున్సిపాల్టీస్ చట్టం 1965 లో చేసిన చట్ట సవరణల రద్దు కోసం చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఫేజ్%-%1 క్రింద నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 150 సీట్లతో నిర్మించిన నూతన వైద్య కళాశాలలకు సంబంధించి గతంలో మంజూరైన పోస్టులకు అదనంగా 380 పోస్టుల భర్తీ చేపట్టాలన్న ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఫేజ్%-%2 క్రింద పాడేరు, మార్కాపూర్, పులివెందుల, ఆదోని మరియు మదనపల్లె లలో నిర్మించిన నూతన వైద్య కళాశాలలో 2024 %-% 25 విద్యా సంవత్సరంకు సంబంధించి 100 సీట్లతో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ కోర్సును ప్రారంభించడానికి అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మద్యం రిటైల్ అమ్మకాలు, ప్రొక్యూర్ మెంట్, క్వాలిటీ కంట్రోల్, ధరల నిర్ధారణ విధానాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు మన రాష్ట్రానికి చెందిన అధికారుల బందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాయి. రూ.22.95 కోట్ల వ్యయంతో జారీచేసిన 21.86 లక్షల భూహక్కు సర్వే పత్రాల స్థానంలో ప్రభుత్వ ముద్ర, క్యూఆర్ కోడ్ తో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని కేబినెట్ నిర్ణయం. రెవెన్యూ శాఖకు సంబంధించి 22ఏ నిషేధిత జాబితా కు సంబంధించి ఫిర్యాదుల సంఖ్యలు పెరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే రెవెన్యూ గ్రామసభలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కేబినెట్ కు సూచించారు. రాబోయే మూడు నెలల కాలంలో, గ్రామ సభలు అయ్యేంత వరకు ఎటువంటి రిజిస్ట్రేషన్లు నిర్వహించబడవని మంత్రి వెల్లడించారు.

## ఏపీ హెూంమంత్రి అనితను కలిసిన

# వివేకా కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి

**అమరావతి :** రాష్ట్ర సచివాలయంలోని రెండో బ్లాక్ మంత్రి వంగలపూడి అనితను మాజీ మంత్రి, దివంగత వైయస్ వివేకానంద రెడ్డి కూతురు సునీత కలిశారు. ఈ సందర్భంగా వివేకా హత్య కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. ప్రభుత్వ పరంగా న్యాయం చేయాలని హెూం మంత్రిని కోరినట్లు తెలిసింది.

దారుణ హత్యకు గురైన మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి నేడు ఏపీ హెూంమంత్రి అనితను కలిశారు. తన తండ్రి వివేకా హత్య కేసులో న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్ల కిందట తన తండ్రి హత్యకు గురైనప్పటి నుంచి, ఇప్పటివరకు జరిగిన అన్ని పరిణామాలను సునీతారెడ్డి హెూంమంత్రి అనితకు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో కొందరు పోలీసు అధికారులు వివేకా హంతకులకు కొమ్ముకాశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా, దర్యాప్తు సందర్భంగా కొందరు పోలీసు అధికారులు కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారని కూడా సునీతారెడ్డి వివరించారు. ఆఖరికి ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులపైనే తప్పుడు కేసులు పెట్టారని, సాక్షులను బెదిరించారని ఆరోపించారు. ఈ సందర్భంగా సునీతారెడ్డికి



ఏపీ హెూంమంత్రి అనిత భరోసా ఇచ్చారు. వివేకా హత్య కేసును సీబీఐ దర్యాప్తు చేస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అనిత స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులను వదిలేది లేదని అన్నారు.

# కోర్టుల్లో పిటిషన్ల వెనుక జగన్ వ్యూహం ఏమిటి ?

**విజయవాడ :** వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇటీవలి కాలంలో రెండు అంశాల్లో కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. అందులో ఒకటి తనకు ప్రతిపక్ష హోదా ఇచ్చేలా స్పీకర్‌ను ఆదేశించాలని .. మరొకటి తనకు సీఎం స్థాయి సెక్యూరిటీ కల్పిచాలని ఆదేశించాలని కోరుతూదాఖలు చేసింది. ఈ రెండు పిటిషన్లు కాస్త అతిశయంగా ఉన్నాయని కనీస రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారికి అర్థమవుతుంది. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని కోర్టులు ఆదేశించలేవు... అలాగే సీఎంలకు మాత్రమే సీఎం స్థాయి సెక్యూరిటీ ఇస్తారు కానీ ఇతరులకు ఇవ్వరు. ఈ విషయాలపై కనీస అవగాహన జగన్ లీగల్ టీమ్‌కు ఉండదా ..?. అయినా ఎందుకు పిటిషన్లు దాఖలు చేశారు ?చీఫ్ మినిస్టర్ అంటే ప్రభుత్వాధినేత. ఆయనకు ఇచ్చే భద్రతను ప్రతిపక్ష నేత హోదా కూడా లేని తనకు కేటాయించాలని.. తాను సీఎంగా ఉన్నప్పుడు అంటే జూన్ మూడో తేదీన తనకు ఉన్న సెక్యూరిటీని తనకు కల్పించాలని జగన్ కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. రాజకీయ నేతలకు హోదాల ప్రకారం భద్రత కల్పించేందుకు పక్కా నిబంధనల ఉన్నాయి. అలాగే పోలీసు డిపార్టుమెంట్ సెక్యూరిటీ రివ్యూ కమిటీ ఉంటుంది. ఎవరికి భద్రత. .. ఎంత మేర కల్పించాలో డిసైడ్ చేస్తారు. జగన్ మాజీ ముఖ్యమంత్రి కాబట్టి ఆయనకు జడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తున్నారు. కానీ జగన్ తనకు సీఎం స్థాయి సెక్యూరిటీ కావాలని.. కనీసం 900 మందితో సెక్యూరిటీ కల్పించాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఇది చాలా అతిశయోక్తిగా ఉందని.. కోర్టు ఏ విధంగానూ ఆయనకు సీఎం రేంజ్ సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించలేదని టీడీపీకి చెందిన న్యాయవాద వర్గాలు చెబుతున్నాయి. 2019లో చంద్రబాబు ఓడిపోయిన తర్వాత ఆయన సెక్యూరిటీని భారీగా తగ్గించారు. ఫోర్ ప్లస్ ఫోర్‌కు తగ్గించారు. చంద్రబాబుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ కల్పించింది. దేశంలో అతి కొద్ది మందికి మాత్రమే ఈ సెక్యూరిటీ ఉంటుంది. ఆయనపై ఓ సారి నక్సల్స్ హత్యాయత్నం చేశారు. ఇంత క్రిటికల్ అయినప్పటికీ చంద్రబాబుకు రాష్ట్ర పరంగా భద్రత తగ్గించారు. ఎన్ఎస్జీ భద్రత ఉన్నప్పటికీ ఆయనపై రాళ్ల దాడులు జరిగాయి. ఆ రాళ్లు వేయడాన్ని అప్పటి డీజీపీ ప్రజాస్వామ్య ప్రక్రియలో నిరసనగా చెప్పి సమర్థించారు కూడా. కుప్పంలో.. అంగళ్లలో.. మార్కాపురంలో.. నందిగామలో చంద్రబాబుపై రాళ్ల దాడులు జరిగాయి. ఆ సమయంలో భద్రతాధికారులు గాయపడ్డారు కూడా. తన సెక్యూరిటీపై చంద్రబాబు పలుమార్లు హైకోర్టుకు వెళ్లారు. కానీ నిబంధనల ప్రకారం భద్రత కల్పిస్తున్నామని ప్రభుత్వం హైకోర్టుకు చెప్పింది. చివరికి భద్రత సరిపోవడం లేదని కేంద్రం ఎన్ఎస్‌జీ సిబ్బందిని రెట్టింపు చేయాల్సి వచ్చింది. చంద్రబాబుకు ఇవ్వలేని సెక్యూరిటీ ఇప్పుడు తనకు కావాలని జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఇక్కడ కొసమెరుపేమిటంటే జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా కూడా లేదు.జగన్ మాజీ సీఎం హోదాలో మాత్రమే ఉన్నారు. ప్రతిపక్ష నేతగా కూడా లేరు. ఆ హోదా కూడా కోర్టే ఇప్పించాలంటూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌కు అసలు విచారణ అర్హతా ఉందా లేదా అన్నది తేల్చాలని కోర్టు నిర్ణయించింది. ఒక వేళ విచారణ అర్హత ఉంటే... అప్పుడు తదుపరి విచారణ జరుపుతారు. కానీ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి జరిగిన .. జరుగుతున్న రాజకీయాలను చూస్తే... స్పీకర్ ను ఏ విషయంలోనూ ముఖ్యంగా సభా వ్యవహారాల విషయంలో కోర్టులు ఆదేశించలేవని అర్థం చేసుకోవచ్చు. జగన్ కు సాధారణంగా ప్రతిపక్ష నేత హోదాకు అర్హత ఉంటే.. రాజ్యాంగపరంగా లభిస్తుంది. అలాంటి చాన్స్ లేదు కాబట్టే ఆయన కోర్టుకు వెళ్లారు. పదేళ్లుగా కేంద్రంలో ప్రతిపక్ష గుర్తింపు ఉన్న పార్టీ లేదు. అక్కడ సుప్రీంకోర్టులో కూడా ఇలాంటి పిటిషన్లు దాఖలైనా అనుకూల ఫలితం రాకపోతే సైలెంట్ అయిపోయారు. అందుకే జగన్ వేసిన పిటిషన్‌కు విచారణార్హతే ఉండనది టీడీపీ గట్టిగా వాదిస్తోంది. వైసీపీ అధినేత రాజకీయ వ్యూహంలో భాగంగా న్యాయస్థానాల్లో పిటిషన్లు వేస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. కోర్టుల్లో ఎదురుదెబ్బలు తగిలితే వైసీపీ నేతలు సహజంగానే చంద్రబాబు కోర్టుల్ని మేనేజ్ చేశారన్న ప్రచారాన్ని ప్రారంభిస్తారు. గతంలో పలుమార్లు ఇదే తరహా ఆరోపణలు చేశారు. అదే సమయంలో తమకు న్యాయం జరగడం లేదని ప్రజల వద్దకు వెళ్లి సానుభూతి కోసం ప్రయత్నించేందుకు ఓ అస్త్రంగా వాడుకుంటారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. అందుకే ఎదురు దెబ్బలు తగులుతాయని తెలిసి కూడా అసాధారణమైన పిటిషన్లు దాఖలు చేస్తున్నారని టీడీపీ వర్గాలు అనుమానిస్తున్నాయి.

## తెలంగాణ డ్రైవర్లూ...

## ఏపీ వారిపై కాస్త మానవత్వం చూపండి

-మొదటిపేజీ తరువాయి

మెరుగవుతుందని ఆకాంక్షించారు. అప్పటి వరకు సాటి ఏపీ డ్రైవర్లపై మానవతా దృక్పథంతో చూడాలని విజ్ఞప్తి చేశారు. పవన్ కల్యాణ్ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. ఆలిండియా పర్మిట్‌తో తెలంగాణ తాత్కాలిక పర్మిట్ తీసుకొని క్యాబ్‌లు నడుపుతున్న తమను తెలంగాణ డ్రైవర్లు అడ్డుకుంటున్నారని పలువురు ఏపీ డ్రైవర్లు జనసేనాని దృష్టికి తీసుకువెళ్లారు. జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగిసిందంటూ ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి అర్జీని స్వీకరించిన పవన్ కల్యాణ్... తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**'తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడుతానని పవన్ చెప్పారు'**

పవన్‌కు అర్జీ ఇచ్చిన అనంతరం ఓ క్యాబ్ డ్రైవర్ మాట్లాడుతూ... ఏపీ క్యాబ్ కనిపిస్తే తగలుబెట్టండని హైదరాబాద్‌లో అంటున్నారని, ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్స్‌ను శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చామని చెప్పారు. ఏపీకి చెందిన ఓ క్యాబ్ డ్రైవర్‌పై మ్యాన్ హ్యాండ్లింగ్ చేశారని, ఇందుకు సంబంధించి సీసీటీవీ ఫుటేజీ ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారన్నారు. అమరావతి అభివృద్ధి జరిగితే తెలంగాణ వారికి కూడా ప్రయోజనం కలుగుతుంది కాబట్టి కాస్త ఓపిక పట్టాలని తెలంగాణవారికి ఆయన విజ్ఞప్తి చేశారన్నారు. పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారన్నారు.

## ఎస్సార్సీ రిపోర్ట్ రాకముందే

## జగన్ సెక్యూరిటీ తొలగించారు

-మొదటిపేజీ తరువాయి

చేసేందుకు ఇవన్నీ మీడియాలో ప్రసారం చేశారని వెల్లడించారు. "ఇటీవల ఒకాయన మాట్లాడుతున్నాడు... జగన్ ఓడిపోయాడు కానీ చచ్చిపోలేదు, చచ్చిపోతే తప్ప పార్టీ నాశనం కాదు అని ఆయన అంటున్నాడు. ఇలాంటి మాటలు మాట్లాడిన తర్వాత... మళ్లీ మీరు భద్రతను తగ్గించే ప్రయత్నం చేస్తున్న తర్వాత... ఆయన భద్రతను గాలికి వదిలేసి... ఆయనను ఏదో ఒక విధంగా ప్రమాదంలోకి నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయం చాలా స్పష్టంగా అర్థమవుతోంది. అందుకే మేం ఈ విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది" అని అంబటి రాంబాబు వివరించారు.

## నెలలో ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలి

-మొదటిపేజీ తరువాయి



చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. ఇది పార్లమెంటులో చట్టరూపం దాల్చేలా పోరాటం చేస్తామన్నారు. "నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు న్యాయం చేస్తాం. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, స్పీకర్ పదవులను బీసీలకే ఇచ్చాం. మంత్రివర్గంలోనూ అగ్రస్థానం కల్పించిన పార్టీ మాది. బీసీలు.. ఆది నుంచీ పార్టీకి అండగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ రిజర్వేషన్లు తెస్తాం. చేనేత రంగంలో సమగ్ర విధానం తీసుకొస్తాం. చేనేతకారుల్లో నైపుణ్యం పెంచి ఆధునిక శిక్షణ ఇప్పిస్తాం. వారికి ఆరోగ్యబీమా కల్పిస్తాం. చేనేత కార్మికులకు జీఎస్టీ తొలగించేందుకు ప్రయత్నిస్తాం. జీఎస్టీ తొలగించకుంటే రియంబర్స్ చేస్తాం. నేతన్నలకు రూ.67 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం. నేతన్నలు సామూహికంగా పనిచేసే విధానానికి శ్రీకారం చుడతాం. చేనేత మగ్గాల కోసం రూ.50వేలు సాయం చేస్తాం. ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలి. చేనేత పరిశ్రమను కాపాడటం మన బాధ్యత. నెలకు ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తున్నా. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తాం. చేనేత మరమగ్గాల కార్మికులకు, సౌర విద్యుత్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చేనేతలో సహజ రంగులను ప్రోత్సహిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

**ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం**

"ఏపీలో ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం, అవినీతి, వ్యవస్థల నిర్వీర్యమే కనబడుతోంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఏనాడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టి.. నిర్వీర్యమైంది. ఇబ్బందులు ఉన్నాయని ఇచ్చిన హామీలను వదిలిపెట్టలేదు. తొలి రోజే ఐదు సంతకాలు పెట్టాను. క్యాబినెట్‌లో పెట్టి నిర్ణయాలు చేసి అమలు చేస్తున్నాం. వైకాపా నేతలు ఐదేళ్లలో ప్రజల భూములు, ఆస్తులు కొట్టేశారు. రికార్డులు తారుమారు చేసి పేదలను అనేక ఇబ్బందులు పెట్టారు" అని చంద్రబాబు మండిపడ్డారు.

**కృష్ణమ్మ పరవళ్ళను తిలకించిన సీఎం**

విజయవాడలో చేనేత దినోత్సవాన్ని ముగించుకొని ఉండవల్లిలోని తన ఇంటికి వెళ్తూ సీఎం చంద్రబాబు తన కాన్వాయ్‌ని ప్రకాశం బ్యారేజీపై ఆపి కిందకు దిగారు. బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరవళ్ళను సీఎం తికలించారు. అక్కడున్న సందర్శకులతో కొద్ది సేపు మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలపై తాజా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## సజ్జల సైడ్ అయిపోయారా.. సైడ్ చేశారా...

**గుంటూరు :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక వెలుగు వెలిగిన పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని జగన్ సైడ్ చేసినట్లే కనపడుతుంది. ఆయన స్క్రీన్ మీద కనపడకుండా జాగ్రత్త పడుతున్నారు. ఆయన వల్ల పార్టీ డ్యామేజీ అయిందని ఆలస్యంగా గుర్తించిన జగన్ నష్ట నివారణ చర్యలు చేపట్టినట్లు తెలిసింది. అధికారంలో ఉన్నప్పుడు అంతా తానే అయి వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫీడ్ బ్యాక్ వల్లనే తాను రాంగ్ ట్రాక్ లో పడినట్లు జగన్ గుర్తించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నేతలతో మాట్లాడటం దగ్గర నుంచి నియోజకవర్గాల నుంచి నివేదికలు తెప్పించి జగన్ కు చేరవేయడంలో నాడు సజ్జలదే కీలక పాత్ర.సజ్జల రామకృష్ణారెడ్డిని సకల శాఖ మంత్రిగా కూడా నాడు విపక్షాలు విమర్శించేవి. మంత్రులుగా ఉన్నా అన్ని శాఖలపై ఆధిపత్యం ఆయనదే ఉండేది. ఒకరకంగా జగన్ కు తలలో నాలుకగా వ్యవహరిస్తూ ఎమ్మెల్యేలను, మంత్రులను కూడా పెద్దగా పట్టించుకునే వారు కాదంటారు. నియోజకవర్గాల్లో నేతల మధ్య నెలకొన్న విభేదాలను కూడా జగన్ దృష్టికి వెళ్లకుండా తానే సర్ది చెబుతూ అంతా తన చేతుల మీదుగానే పాలన జరగాలన్న భావనలో సజ్జల రామకృష్ణారెడ్డి ఉండేవారంటారు. ముఖ్యమంత్రి జగన్ ను కలిసే కన్నా సజ్జలను కలిస్తే పని అయిపోతుందని నాడు ఐదేళ్లు భావించిన నేతలు చాలా మంది ఉన్నారంటే అది నిజం. నామినేటెడ్ పోస్టుల భర్తీ దగ్గర నుంచి మంత్రి పదవుల ఎంపిక వరకూ అంతా సజ్జల చెప్పినట్లే నడిచేదంటారు. ప్రధానంగా హోంమంత్రి ఉన్నప్పటికీ నాడు సజ్జల చెబితేనే డీజీపీ కాని, ఉన్నతాధికారులు కానీ స్పందిచేవారంటారు. లేదంటే లేదు. ఇక జగన్ వద్దకు వెళ్లి వచ్చి మీడియాతో విషయాలను పంచుకునేది కూడా సజ్జలే. చివరకు ఎన్నికల వేళ అభ్యర్థుల ఎంపికలో కూడా ఆయన కీలక భూమిక పోషించారంటారు. మరోవైపు ఆయన కుమారుడు సోషల్ మీడియా వింగ్ కు చీఫ్ గా ఉండటంతో నివేదికలు కూడా ఆయన అనుకున్నట్లుగానే వచ్చేవని చెబుతారు. అలా ఐదేళ్ల పాటు సజ్జల రామకృష్ణారెడ్డి ఒక ఆటాడుకున్నారు. టీడీపీ ప్రభుత్వం కూడా... అలాంటిది పార్టీ దారుణంగా ఓటమి పాలయిన తర్వాత కొందరు వైసీపీ నేతలు నేరుగా సజ్జల రామకృష్ణారెడ్డిపై విమర్శలు చేయడం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం కూడా సజ్జల పై నజర్ వేసి ఉంది. అనేక కేసులు తమపై నమోదు కావడానికి ప్రధాన కారణం ఆయనేనని టీడీపీ నేతలు ఇప్పటికీ భావిస్తున్నారు. వీటన్నింటి నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ సజ్జల రామకృష్ణారెడ్డిని దూరం పెట్టినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

- నారాయణ చెప్పిందే వేదం.. ఆయన తలుచుకుంటే మెమోలు తప్పవు
- ఏపీడీని అడ్డం పెట్టుకొని విభజించి పాలిస్తున్న వైనం
- నారాయణ అంటే ఏడు మండలాల్లో హడలే

# కంప్యూటర్ ఆపరేటర్ నారాయణ కనుసన్నల్లోనే

## వైపాలెం ఏపీడీ కార్యాలయమంతా

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 7)

యర్రగొండపాలెం ఉపాధి ఏపీడీ కార్యాలయంలో నారాయణ అంటే హడల్. ఆయన తలుచుకుంటే ఏమైనా చేయగలడు. మెమోలు సైతం ఇప్పించగలడు. అందుకే ఆయనంటే ఏడు మండలాల్లోని ఉపాధి సిబ్బంది జంకుతున్నారు. ఆయన చెప్పిందే వేదంలా భావిస్తున్నారు. ముడుపులిచ్చుకుంటూ ప్రసన్నం చేసుకుంటున్నారు. ఒకప్పుడు వైపాలెం ఏపీడీ కార్యాలయంలో యర్రగొండపాలెంలో ఉండేది. దాని పరిధిలో నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల, పెద్దరవీడు మండలాలు ఉండేవి. కాగా గత వైసీపీ ప్రభుత్వంలో ఉపాధి ఏపీడీ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా కుదించింది. దానిలో భాగంగా యర్రగొండపాలెంలో ఉన్న ఏపీడీ కార్యాలయాన్ని మార్కాపురంకు మార్చారు. దాని పరిధిలో యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు అదనంగా మార్కాపురం, దొనకొండ మండలాలను కలిపారు. దీంతో ఏడు మండలాలకు ఒకరే ఏపీడీ విధులు నిర్వహిస్తున్నారు.

### ఏపీడీగా మహిళా ఉద్యోగి కావడంతో

ఏపీడీగా మహిళా ఉద్యోగి విధులు నిర్వహిస్తుండడంతో ఆమె ఎక్కడికైనా విజిట్‌కు వెళ్లేటప్పుడు కంప్యూటర్ ఆపరేటర్‌ను సహాయ కారిగా తీసుకెళ్లేవారు. అలాగే ఏదైనా సమాచారం మండలాలకు చేరవేయాలన్నా ఆమెను నమ్మినబంటుగా ఉన్న నారాయణకే చెప్పమనేవారు. దీంతో నారాయణ తానే ఏపీడీగా ఫీల్ అవుతూ ఏడు మండలాల ఉపాధి సిబ్బందిని తన చెప్పు చేతల్లో పెట్టుకునేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నాడు. తన హవా సాగించుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. ఉపాధి సిబ్బందిలో ఒకరికి తెలియకుండా ఒకరికి సమాచారం చేరవేస్తు వారి మధ్య ముష్టి యుద్ధాలు పెడుతున్నాడు. నేరుగా ఏపీడీ చెప్పారంటూ వసూళ్లకు పాల్పడుతున్నాడు. అంతే కాకుండా పై అధికారి మాట్లాడినట్లుగానే సిబ్బందిని తీసేసి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. ఇంత జరుగుతున్నా అధికారి పట్టించుకోకపోవడంతో అది పత్రికల వరకు వెళ్లింది.

### ముడుపులిచ్చాను నన్నేం చేస్తారు

కంప్యూటర్ ఆపరేటర్ నారాయణ చేస్తున్న పనులు పత్రికల్లో రావడంతో ఉన్నతాధికారులు విచారణకు వచ్చారు. మమ అనిపించి వెళ్లారు. దీంతో ముడుపులిచ్చాను... ముడుపులు తీసుకున్నారు.. వెళ్లారు. నన్నేం చేయలేరు. కానీ పత్రికల్లో ఎవరు రాయించారో, ఎవరెవరి హస్తం ఉందో నాకు ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. వారి భరతం పడతానంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఉపాధి సిబ్బంది మరింత భయాందోళనకు గురవుతున్నట్లు సమాచారం. ఏపీడీ కార్యాలయానికి ఫోన్ చేసి ఏ చిన్న సమాచారం అడిగినా మాకు తెలియదంటూ ఫోన్ పెట్టయడం సిబ్బంది వంతైంది.






### సెలవుపై వెళ్లిన ఏపీడీ

నారాయణ అవినీతి, అక్రమాలు పత్రికల్లో ఎక్కడంతో నిన్నటి వరకు ఏపీడీగా పని చేసిన మహిళా ఉద్యోగి సెలవు పై వెళ్లారు. దీంతో ఆమె స్థానంలో జిల్లా కేంద్రం నుంచి ఒక అధికారిని నియమించారు. ఏది ఏమైనా అక్రమాల నారాయణ పై లోతైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోకుంటే తాము ఉద్యోగాలకు రాజీనామాలు చేస్తామని పలు మండలాల ఉపాధి సిబ్బంది చెప్పడం గమనార్హం. మరి ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఉపాధి సిబ్బంది పై పెత్తనం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న కంప్యూటర్ ఆపరేటర్ నారాయణ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో, లేదో వేచి చూడాల్సిందే.

---

# వైద్య సేవల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 7)

వైద్య సేవలు అందించడంలోనూ, ఆసుపత్రి నిర్వహణలోనూ ఎలాంటి నిర్లక్ష్యము, లోపము ఉండకూడదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. బుధవారం ఆమె గిద్దలూరులో విస్తృతంగా పర్యటించారు. స్థానిక ఏరియా ఆసుపత్రితో పాటు టిడ్కో ఇళ్లను, సాంఘిక సంక్షేమ శాఖ కాలేజీ విద్యార్థుల హాస్టలును, గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏరియా ఆసుపత్రిలో గంటసేపటికి పైగా గడిపిన కలెక్టర్ చిన్నపిల్లల చికిత్స, ప్రసూతి, డయాలసిస్, వైద్యుల ఛాంబర్లు, తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాలలోని రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. టిడ్కో ఇళ్ళ పనుల పునరుద్ధరణ టిడ్కో ఇళ్ళు, (తరువాయి 4లో...)

# ప్రజాసమస్యలు పరిష్కరిస్తా

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర




(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఆగస్టు 7)

ప్రజా సమస్యల పరిష్కారంలో తానెప్పుడూ ముందుంటానని, అధికారులు కూడా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బాధ్యతగా పని చేయాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో మంచినీటి పథకాలు నిర్వీర్యమయ్యాయన్నారు. మరమ్మత్తులకు గురైన మంచినీటి పథకాన్ని పట్టించుకున్న వారే లేరన్నారు. సర్పంచ్‌లు గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత వారి పై ఉందన్నారు. సమావేశం అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి ఆ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

### లైబ్రరీ రూముకు భూమి పూజ

స్థానిక కస్తూరిబా పాఠశాలకు మంజూరైన లైబ్రరీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఉగ్ర భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కస్తూరి బా గాందీ పాఠశాల విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినరల్‌వాటర్ అందిస్తున్న టీడీపీ నాయకులు పువ్వాడ నాగరాజును ఎమ్మెల్యే ఉగ్ర అభినందించారు. ఆర్‌ఓ ప్లాంట్‌ను రిపేరు చేయిస్తానని పాఠశాల ప్రాంగణంలో ఉన్న విద్యుత్ లైనును తొలగించేలా చర్యలు తీసుకుంటానన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిధులు ఇచ్చేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. స్థానిక జూనియర్ కాలేజీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ సమస్యలను తెలుసుకున్నారు. (తరువాయి 4లో...)



# కంభం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేసేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఆగస్టు 7)

చారిత్రక కంభం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. బుధవారం గిద్దలూరు నియోజకవర్గంలో పర్యటించిన ఆమె, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాతో కంభం చెరువును పరిశీలించారు. చెరువుకు సంబంధించిన వివరాలను, చారిత్రక నేపథ్యాన్ని అధికారులు ఈ సందర్భంగా ఆమెకు వివరించారు. 5917 ఎకరాలకుపైగా విస్తీర్ణం కలిగిన ఈ చెరువు కింద సుమారు 7వేల ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు చెప్పారు. ఈ చెరువులో 2.952 టిఎంసిల నీటిని నిలువ చేసుకోవచ్చని, ప్రస్తుతం 0.182 టీఎంసీల నీరు ఉందని తెలిపారు. చెరువు స్లూయిజ్‌కు మరమ్మతులు పూర్తి చేశామని, ఈ చెరువు కట్టను సుందరీకరించేందుకు 67 లక్షల రూపాయల వ్యయంతో (తరువాయి 4లో...)

# వైద్య సేవల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు









ఆ కాలనీలో ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను పునరుద్ధరించి మార్చి నెలాఖరులోగా అన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. టిడ్కో జిల్లా సముదాయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇక్కడ మొత్తం 1248 గృహాలు నిర్మిస్తున్నామని, వీటితో పాటు ఇతర మౌలిక సదుపా యాలు కూడా పూర్తి చేయటానికి రూ.70.77 కోట్లు కావాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా కలెక్టరుకు తెలిపారు. దీనిపై ఆమె స్పందిస్తూ ఈ నిధులను విడుదల చేయ టానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని, నిర్మాణ పనులను మార్చి లోగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేలా చూడాలని చెప్పారు.

**గురుకుల సమస్యలు పరిష్కరిస్తాం**

గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మరిన్ని మరుగుదొడ్లు కల్పించడంతోపాటు బట్టలు ఉతుక్కోవటానికి అవసరమైన ప్లాట్ఫామ్ నిర్మాణం కూడా ఏర్పాటు చేసేలా చూస్తామని తెలిపారు. ఈ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్.... విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారిలోని విద్యా ప్రమాణాలను పరీక్షించారు. తాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు. తమకు ఆరు నెలల నుంచి జీతాలు రావటం లేదని ఆయా, ఏ.ఎన్.ఎం.లు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించారు. పెండింగ్ జీతాలు త్వరగా వచ్చేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు.

**మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం**

సాంఘిక సంక్షేమ కాలేజీ విద్యార్థుల హాస్టలును కలెక్టర్ తనిఖీ చేశారు. ఇక్కడ ఉంటున్న విద్యార్థుల వివరాలు, వారు చదువుతున్న కోర్సులు, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని స్వయంగా ఆమె తిని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, స్థానిక ఎంపీడీవో హేమలత, తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

## బాధాపురంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 7)

దొనకొండ మండలం బాధాపురం అంగన్‌వాడీ ఒకటి, రెండు సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్ ధూళిపాళ్ల లక్ష్మీ నరసమ్మ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడం యొక్క ప్రాధాన్యత గురించి ఆమె వివరించారు. ప్రతి తల్లి తమ బిడ్డలకు పాలు ఇవ్వడం ద్వారా ఎంత ప్రాధాన్యత ఉందో లక్ష్మీ నరసమ్మ వివరించారు. కొంతమంది తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వకుండా అందం పోతుందని, అపోహలకు గురై పిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె అన్నారు. తమ పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా రోగ నిరోధ శక్తి పిల్లలకు పెరుగుతుందన్నారు. గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆమె వివరించారు. పుట్టిన పిల్లలు బరువు విషయంలో విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలకు పౌష్టికాహారం ఎంతో అవసరం అని లక్ష్మీ నరసమ్మ వివరించారు. అంగన్వాడి సెంటర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పిల్లలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుభాషిని, అంగన్‌వాడీ కార్యకర్తలు బి కుమారి, లక్ష్మీ నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరిస్తా






హైస్కూల్ బాలికలు గీసిన ఎమ్మెల్యే చిత్రపటాన్ని ఆయనకు అందించారు. హైస్కూల్, కస్తూరి బా పాఠశాలలో విద్యార్థులతో ఎమ్మెల్యే ఉగ్ర గ్రూపు ఫొటో దిగి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, టీడీపీ నాయకులు వేమూరి సుబ్బారావు, పులి ప్రతాప్‌రెడ్డి, పెద్దన్న, పువ్వాడి నాగరాజు, కొల్లా శ్రీరాములు, త్యాగంరెడ్డి మాలకొండారెడ్డి, ములకా నాగేశ్వరరావు, జోసఫ్, పులి ప్రసాద్‌రెడ్డి, వెలిది శ్రీను, బాల సుబ్బయ్య, కేశవులు, కొండపు నాయుడు, బుచ్చిరెడ్డి, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కంభం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేసేలా చర్యలు

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఇరిగేషన్ డి.ఈ.జాకీర్ అహ్మద్ వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ మరింత మంది పర్యాటకలను ఆకర్షించేలా ఈ చెరువును అభివృద్ధి చేయటంపై దృష్టి సారిస్తామన్నారు.




## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చొరవతో తొలగిన గుమ్మళ్ళదిబ్బ స్మశానవాటిక సమస్య

### ఎమ్మెల్యే స్పందనతో హర్షం వ్యక్తం చేస్తున్న జనసేన నాయకులు

(షణ్ముఖ వెలుగు, కోవూరు, ఆగస్టు 7)

కరెంటు పోతే చీకట్లో ముగ్గుతున్న కోవూరు బిసి హాస్టల్ విద్యార్థినులకు ఇన్వేటర్ సమస్య కావచ్చు. పాతికేళ్లుగా ఆర్ టి సి బస్సు హారను మోగని వవ్వేరు వాసులకు బస్సు సౌకర్యం కావచ్చు, సమస్య ఏదైనా సరే తన దృష్టికి వచ్చిందంటే పరిష్కారం కావలసిందే. మాటలతో మభ్య పెట్టడం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కి చేత కాదు. మొన్నకు మొన్న పెన్షన్ల పంపిణి సందర్భంగా కోవూరు మండలం గుమ్మళ్ళదిబ్బ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి అడవిని తలపిస్తున్న హిందూ స్మశాన వాటిక దుస్థితి జనసేన నాయకులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి తెచ్చారు. సరిగ్గా వారం తిరిగే లోపు గుమ్మళ్ళదిబ్బ గ్రామానికి జేసీబి పంపి చిట్టడివిలా వున్న స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టి ముళ్ళ పగలను తొలగించి శుభ్రం చేయించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పందన పట్ల కోవూరు మండల జనసేన నాయకులు షేక్ అల్తాఫ్, మురహరి, ప్రదీప్, పరిటాల వెంకటేష్, తలపల శ్రీనివాసులు, గౌరబత్తిన శ్రీనివాసులు, హర్షం వ్యక్తం చేశారు.






## తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన బైరెడ్డి, దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 7)

పామూరు మండల నూతన తహసీల్దార్‌గా బుధవారం బివి రమణారావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమణారావుకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి శుభాకాంక్షలు తెలిపి, కలియుగ దైవం శ్రీ తిరుపతి తిరుమల వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహూకరించారు. ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా భావించి పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారిరువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, టిఎన్ఎస్వి జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు బాబు, ఎర్ర సింగ్ రాయుడు, తుమ్మ ఆంజనేయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో వంట చేయించిన ఘటనను సుమోటోగా స్వీకరించాం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 7)

గురుకుల పాఠశాలలో విద్యార్థులతో వంటలు చేయించిన ఘటనను ఎస్టీ కమిషన్ సుమోటోగా స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల చేత ఈ విధంగా వంటలను చేయించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల చేత పనిచేయిచడం సరైన విధానం కాదు, జరిగిన ఘటనకు బాధ్యులు ఎవరైతే ఉన్నారో వారిమీద చట్టప్రకారంగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకుపోతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు యర్రగొండపాలెంలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడ కూడా వర్కర్లు లేరని గిరిజన విద్యార్థుల ద్వారా మళ్ళీ ఈ సంఘటనలు వంటలు చేయించే విషయం పునరావృతం అయితే కమిషన్‌గా ప్రభుత్వం తరపున కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# నగరంలో బ్లాక్ స్పాట్స్‌ని గుర్తించి ప్రతి రోజు శుభ్రం చేయాలి

## నగరపాలక కమిషనర్ జస్వంత్ కుమార్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)
అసిస్టెంట్ కమీషనర్, మునిసిపల్ ఇంజనీర్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, శానిటరీ సూపర్‌వైజర్ శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని 70 సచివాలయాల వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలతో ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయములోని కమీషనర్ ఛాంబర్‌లో నగరంలోని పారిశుధ్య పనులపై నగరపాలక కమిషనర్ జస్వంత్ కుమార్ సమావేశము ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ఒంగోలు వారి సూచనల మేరకు నగరంలో మార్పు తేవడం కోసం పారిశుధ్య పనులు, ఇంటి వ్యర్థాలు తొలిగించుట, నీటి సరఫరా, వీధి దీపాలు వెలగకపోవుట లాంటివి పర్యవేక్షించేందుకు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, వార్డ్ అమెనిటీస్ సెక్రటరీలు, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రెటరీలతో టీంలు ఏర్పాటు చేసి, వారిని పర్యవేక్షించుటకు అసిస్టెంట్ ఇంజినీర్లను సూపర్వైజరీ ఆఫీసర్లుగా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను లైజన్ ఆఫీసర్లుగా నియమించుచు ఆగష్టు 8నుంచి అక్టోబర్ 10వ తేదీ వరకు మూడు రోజులకు ఒక డివిజన్ చొప్పున స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించుటకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు నగరంలో బ్లాక్ స్పాట్స్‌ని గుర్తించి ప్రతి రోజు శుభ్రం చేయాలి, ఎక్కడ కూడా చెత్త కుప్పలు లేకుండా చూడాలని తెలియచేయడం జరిగింది. గార్బేజ్ వెహికల్స్ ద్వారా ఇంటి ఇంటికి తిరిగి చెత్త సేకరించే విధముగా చూడాలని తెలిపారు.

పారిశుధ్య పనులు, రోడ్ల పై చెత్త, కాలువల్లో సిల్ట్ తొలిగించుట ప్రతి రోజు తూచా తప్పకుండా నిర్వహించవలెనని శానిటేషన్ సెక్షన్ అధికారుల ను ఆదేశించడం జరిగింది. ప్రజలు కూడా చెత్తలను మునిసిపల్ గార్బేజ్ వెహికల్స్ నకు మాత్రమే ఇవ్వాలన్నారు. అలా కాకుండా రోడ్ల మీద, కాలువలో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలమును దృష్టిలో పెట్టుకుని నగరంలో కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా నీరు నిల్వ ఉన్న దగ్గర ఆయిల్ బాల్స్ వేయడం, ఆంటీ లార్వాల్ ఆపరేషన్స్ చేయడం, ఫాగింగ్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు సూచించారు. ఇంటి పరిసరాలు శుభ్రముగా ఉంచుకోవడం, వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సచివాలయ హెల్త్ సెక్రెటరీలతో కలిసి వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు నగర ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

# తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమం






(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 7)
పొదిలి నగర పంచాయతీ ఒకటో సచివాలయం పరిధిలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర ఆధ్వర్యంలో తల్లి పాలు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలు, పలువురు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ బాలింత తొలి దశలో బిడ్డకి అందించే పాలలో కోలేస్ట్రాల్ ఉంటుందని, దీని ద్వారా పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, అంతేగాక తల్లి పాలు అమృతంతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె. మెరీనా, పంచాయతీ సెక్రటరీ కె.సూర్యనారాయణ, ఏ. ఎన్.ఎం.కె.విజయ, ఎంఎల్‌హెచ్ పి సుప్రజ, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారంపై మంత్రి నారాయణ స్పెషల్ ఫోకస్

## శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నెల్లూరు ప్రజల నుంచి వినతులు స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 7)
నెల్లూరులో ప్రజా సమస్యల పరిష్కారంపై మంత్రి పొంగూరు నారాయణ స్పెషల్ ఫోకస్ పెట్టారు. శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నెల్లూరు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కలెక్టర్ కార్యాలయంలో అర్జీల స్వీకరణలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ప్రజల నుంచి వచ్చే వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని మంత్రి నారాయణ నిర్ణయించుకున్నారు. ఇప్పటికే నెల్లూరు కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, చాలావరకూ దరఖాస్తులు మంత్రి నారాయణ పరిష్కరించారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యం

## విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 7)
శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్యమైన కూడళ్లలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ చేస్తున్నారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలు, రికార్డులు సక్రమంగా లేని వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడినా, ఇతరులకు అసౌ కర్యం కలిగేలా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినా, మద్యం తాగి వాహనాలు నడిపినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఈ-చలనా రూపంలో జరిమానాలు విధిస్తున్నారు. ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా ట్రాఫిక్ రూల్స్, సీసీ కెమెరాలు ప్రాముఖ్యత, సైబర్ నేరాల పట్ల అవగాహనా కల్పిస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా వాహన తనిఖీలు నిర్వహించారు.



చట్ట వ్యతిరేక శక్తులను కట్టడి చేసేందుకు, రద్దీ ప్రాంతాల్లో చోరీలు, చైన్ స్నాచింగ్‌లు, మహిళలు, పిల్లలపై వేధింపులు నియంత్రణకు అనుమానితులను గుర్తించి విచారిస్తున్నారు.

# మార్కాపురం సర్వజన ఆస్పత్రిలో అరుదైన తుంటి మార్పిడి ఆపరేషన్ విజయవంతం




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, ఆగస్టు 7)
మార్కాపురం సర్వజన ఆస్పత్రిలో అరుదైన తుంటి మార్పిడి ఆపరేషన్ అధిక ప్రమాద స్థాయిలో చేయడం జరిగింది. రోగులు పేర్లు జి అంకమ్మ(68), ఎస్ రామకృష్ణ(48)కి తుంటీ ఎముక ఇరగటం వలన వీరు మార్కాపురం సర్వజన ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. వీరికి ఎముకలు విభాగం సంబంధించిన అసోసియేట్ ప్రొఫెషన్ డాక్టర్ వీరాంజనేయ నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మనోరంజన్ హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ పి.సావిత్రి, ప్రిన్సిపాల్ నాగరాజమన్నారు సహకారంతో వారి యొక్క ఆపరేషన్ కావలసిన సామాగ్రిని సమకూర్చారు. వారికి తుంటి ఎముక ఆపరేషన్ సమయంలో మత్తు డాక్టర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గౌతమి ప్రియా, వేణుగోపాల్‌రావుల సహకారంతో ఆపరేషన్ విజయవంతం చేశారు. వారిని నడిపించడం కూడా జరిగింది.

# పొదిలి తహసీల్దార్‌ను కలిసిన టీడీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 7)
పొదిలి మండలం తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఎంవీ కృష్ణారెడ్డిని పొదిలి మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు, మండల ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీను, క్లాస్ వన్ కాంట్రాక్ట్ కాటురి శ్రీనివాస్ (దుబాయ్), కాటురి హనుమంతరావు, మండల కార్యదర్శి కాటురి శ్రీను, దంతులూరి వెంకట్రావు, కాంట్రాక్టర్ కంచర్ల రమేష్, కాటూరి వెంకట్రావులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# అగ్రిగోల్డ్ జామాయిల్ తరలిస్తుండగా అడ్డుకున్న గ్రామస్తులు





(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 7)
ప్రభుత్వం ఆధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ జామాయిల్ చెట్లపై రోజు గొడ్డలి వేట్లు పడుతూనే ఉన్నాయి. సీఎస్‌పురం మండలం పెద్దరాజుపాలెం, పామూరు మండలంలోని గుమ్మలంపాడు పడమట కట్టకిందపల్లిలో రెవెన్యూ సరిహద్దుల్లో ఉన్న జామాయిల్ చెట్లపై స్మగ్లర్లు కన్నేశారు. జామాయిల్ కర్ర తరలిస్తున్నారని ప్రజలు పోలీస్ రెవెన్యూ అధికారులకు సమాచారం చేరవేశారు. పత్రికలో ఎన్ని కథనాలు రాసిన స్మగ్లర్లు యధావిధిగా వాళ్ళ పని వాళ్ళు చేసుకోబోతున్నారు . స్థానిక వరికుంటపాడు పంచాయతీలోని జంగారెడ్డి పల్లి అగ్రిగోల్డ్ భూములు అక్రమంగా జామాయిల్ చెట్లు నరికివేత చేసి ట్రాక్టర్‌లో తరలిస్తుండగా స్థానిక గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని తగిన చర్యలు తీసుకుంటారని, ప్రభుత్వం ఆస్తులను ధ్వంసం కాకుండా చూసుకుంటారని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# పారిశుధ్య కార్మికుడి కుటుంబానికి తక్షణ సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 7)
పొదిలి నగర పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న గడ్డం చిన్న మస్తాన్ అనే వ్యక్తి మరణించడంతో భూమి ఖర్చుల నిమిత్తం 15 వేల తక్షణ సాయాన్ని కమిషన్ చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సురేంద్ర పాల్గొన్నారు.

# కేరళ వరద బాధితులకు అండగా నిలవాలి

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సింగరాయకొండలో విరాళాలు

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 7)
ఇటీవల కేరళ రాష్ట్రంలో వరద బాధితులకు అండగా నిలవాలని సింగరాయకొండ పట్టణాలు బుధవారం నాయకులు విరాళాలు సేకరించే విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్ ముందు రైల్వే రోడ్డుకి వెళ్లే దారిలో విరాళాల ప్రక్రియ ప్రారంభించారు. దీనికి అనూహ్యమైన ప్రజల వద్ద నుంచి లభించింది ఎవరికి తోచిన సాయం ఆర్థికంగా సహాయం అందించారు. ఎవరికి తోచినంత వారు సహాయ, సహకారాలు అందించాలని తోటి వారికి బాసటగా నిలవాలని ప్రజా సంఘాల నాయకులు ప్రజలకు తెలియజేశారు. సింగరాయకొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం కమిటీ సభ్యులు టంగుటూరి రాము టి రామ్మూర్తి, కోటపాటి నారాయణ ప్రజాశక్తి విలేఖరి , సింగరాయకొండ పడే టంగుటూరి రాము, టి రామ్మూర్తి, కోటపాటి నారాయణ ప్రజాశక్తి విలేఖరి సింగరాయకొండ పడిదపు రవికుమార్ అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు పులుగుర కృష్ణయ్య, నక్క మాల్యాద్రి ,బి లక్ష్మణ్, నాగార్జున, సురేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విరాళాలు ఇచ్చే దాతలు కేరళ వరద బాధితులకు సహాయం 11 వేల 272 విరాళాలు ప్రజల వద్ద నుంచి లభించడంతో పై వారు ప్రత్యేకంగా ఆశ్రమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బి.హరిబాబు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.






# ప్రాణ భయం అంటూ జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారు



**సామాజిక బస్సుయాత్ర చేసే అర్హత జగన్‌కు లేదు**
**అధికారం కోల్పోయిన రెండు నెలలకే జగన్ ప్యాంటు తడుపుకుంటున్నాడు**
**28 మంది దళితుల్ని అత్యాచారం చేసి చంపేసిన నీతి చరిత్ర జగన్ ప్రభుత్వానిది**
**జగన్మోహన్ రెడ్డి బయట తిరగడం కంటే చంచల్ కూడా జైల్లో ఉండడం బెటర్**
**సొంత పార్టీ కార్యకర్తలే జగన్ పై తిరగబడే రోజులు తొందరలోనే ఉన్నాయి**
**టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 7)

వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎంతోమంది దళితులని పొట్టన పెట్టుకున్న జగన్మోహన్‌రెడ్డి టిడిపి అధికారంలోకి రాగానే ప్రాణభయంతో ప్యాంటు తడుపుకుంటున్నాడని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. వైసీపీ కార్యకర్తలే ఆయన పైకి తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన జోస్యం చెప్పారు. నెల్లూరులోని టిడిపి కార్యాలయంలో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి బయట తిరగడం కంటే.. చంచల్ గూడా జైల్లో ఉండడమే బెటర్ అంటూ కోటంరెడ్డి వ్యాఖ్యానించారు.. వైసీపీ హయాంలో జరిగిన నేరాలలో 65% అత్యాచారాలే ఉన్నాయని, వాటిల్లో దళితులపై జరిగిన దారుణాలే ఎక్కువ అంటూ కోటంరెడ్డి మండిపడ్డారు.. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ని పిచ్చివాడిగా చిత్రీకరించి వైసీపీ నేతలు హత్య చేశారంటూ ఆయన వ్యాఖ్యానించారు. దళిత యువకుడ్ని హత్య చేసి డోర్ డెలివరీ పంపించిన ఎమ్మెల్సీ అనంత బాబు పై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. పులివెందుల నియోజకవర్గంలో దళిత మహిళను అత్యాచారం చేస్తే, నిందితులను కూడా అరెస్టు చేయలేని అసమర్ధ వ్యక్తిగా జగన్ నిలిచిపోయారని ధ్వజమెత్తారు. చిన్నాన్న హత్య కేసులో అవినాష్ రెడ్డిని కాపాడేందుకు ఢిల్లీకి వెళ్లిన జగన్.. ఒక్క రోజైనా రాష్ట్ర ప్రయోజనాల గురించి చర్చించారా అంటూ ప్రశ్నించారు. ప్రతిభా భారతి, బాలయోగి వంటి దళితులను దేశం గౌరవించే అత్యుత్తమ పదవికి సిఫారసు చేసిన ఘనత చంద్రబాబుదని కోటంరెడ్డి కొనియాడారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను జగన్మోహన్ రెడ్డి పక్కదారి పట్టిస్తే, దళితుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది అంటూ ఆయన గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మామిడాల మధు,, కువ్వారపు బాలాజీ, ప్రశాంత్, మెయుదిన్, జాకీర్, ఆకుల హనుమంత రావ్, వైవీ గురు, వినుకుల సుధాకర్ రాజు, మహేష్, రబ్బాని, టీడీపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల ప్రత్యేక పూజలు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 7)

గిద్దలూరు మండలం, సంజీవరాయునిపేట పంచాయతీలోని దంతెరపల్లె గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవ మహెూత్సవంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు పూజారులు, గ్రామస్థులు పూలమాల శాలువాలు వేసి మేళాతాలాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, నంది శ్రీను, కడియం శేషగిరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జీవీఎస్ఎం కళాశాలలో నేషనల్ హ్యాండ్లూమ్స్ డే



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 7)

మండల కేంద్రంలోని జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం "నేషనల్ హ్యాండ్లూమ్స్ డే" కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివిఎల్ సుధారాణి అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమల యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత మరియు అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యు.ఎ.సి. కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్. మాణిక్య రావు , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆదాల





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 7)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 31వ డివిజన్‌కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి తల్లి సోమవారం కాలం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి 31వ డివిజన్లోని లాయర్స్ కాలనీలోని చెన్నారెడ్డి కృష్ణవేణమ్మ నివాసంకు చేరుకుని చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాలం చేసిన చెన్నారెడ్డి కృష్ణవేణమ్మ మరణానికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. చెన్నారెడ్డి హరిచంద్ర రెడ్డిని పరామర్శించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, ఏకొల్లు విజయరామిరెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి, నాయబ్ రసూల్, కాలేజి, నారాయణరెడ్డి, సతీష్, రామయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, మల్లు సుధాకర్ రెడ్డి, పి కోటేశ్వర్ రెడ్డి, పాశం శ్రీనివాస్, సీహెచ్ హరిబాబు యాదవ్, పాలకీర్తి రవికుమార్, కల్లూరు లక్ష్మీరెడ్డి స్వర్ణ ప్రసాద్, కొండేటి నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## తల్లిపాలే అమృతం ఐసిడియస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 7)

తల్లి పాలు బిడ్డకు సంపూర్ణ ఆహారం అందిస్తుందని ఐసిడియస్ సూపర్వైజర్ మల్లేశ్వరి అన్నారు. తల్లిపాలు వారోత్సవాలు భాగంగా కనిగిరి సిడిపిఓ సరోజినీ ఆధ్వర్యంలో కనిగిరి మండలం చాకిరాల అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు సరిపడి పోషకాలు, వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయని, తల్లిపాలు వల్ల బిడ్డకు శ్వాసకోస వ్యాధులను విరేచనాలు అస్తమాల నుండి రక్షణ చేకూరుస్తుందని, తల్లి బిడ్డల బంధం బలపడుతుందని ఆమె అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వాలని, ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే బిడ్డకు ఇవ్వాలన్నారు. తల్లిపాలు అండాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్,ఎముకల వ్యాధి మొదలైన వాటి ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు. తల్లిపాలలో యాంటీబాడీలు ఉన్నాయని, ఇవిబిడ్డను అనేక అనారోగ్యాల నుండి రక్షించడంలో సహాయపడతాయని తెలిపారు. యాంటీబాడీస్ అనేది శరీరంలో ఇన్ఫెక్షన్‌తో పోరాడే కణాలని, తల్లిపాలు తాగని పిల్లల కంటే తల్లిపాలు తాగే పిల్లలకు ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ దీపిక, జ్యోతి, జరీనా, మాధవి ఆరోగ్య సిబ్బంది ఆదిలక్ష్మి, సౌజన్య, వెంగమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## గిద్దలూరు తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం ఆంజనేయరెడ్డి

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 7)

గిద్దలూరు తహశీల్దార్‌గా ఎం.ఆంజనేయరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆయనకు వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు వై.పి.రంగయ్య, వీఆర్వో సంఘం నాయకులు, వీఆర్ఏ సంఘం నాయకులు రెవెన్యూ సిబ్బంది శాలువా, పూలమాలలతో సన్మానించి స్వాగతం పలికారు.

## అల్లినగరం ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మార్కాపురం డిప్యూటీ డీఈఓ చంద్రమౌళీస్వర్

(షణ్ముక వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 7)

కొమరోలు మండలంలోని అల్లినగరం మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి చంద్రమౌళిస్వర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనం, విద్యార్థుల యొక్క విద్యా స్థాయిని, నోట్ పుస్తకాలను, ఐఎఫ్‌పి ఫ్యానెల్ వినియోగం, ఉపాధ్యాయుల యొక్క డైరీలు, లెసన్ ప్లాన్‌లు, మధ్యాహ్న భోజనం పథకం రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా డైరీలు, లెసన్ ప్లాన్‌లు తప్పనిసరిగా రాయాలని ఆదేశించారు. డైరీలు లెసన్ ప్లాన్‌లు రాయని వారిపై, సిలబస్ సకాలంలో పూర్తి చేయని వారిపై, నోటు పుస్తకాలు కరెక్షన్ చేయని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలోని అన్ని తరగతులను మానిటరింగ్ చేయాలని తెలిపారు. గురువారం నాడు జరిగే ఎస్ఎంసి ఎన్నికలను ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులందరూ కలిసికట్టుగా ఎన్నికను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎస్ఎంసి ఎన్నిక గురించి పలు సూచనలు తెలిపారు. అనంతరం అల్లినగరం మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. గుడ్లు చిక్కి, బియ్యం వినియోగం, వీటి నిల్వలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. వీరి వెంట అల్లినగరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, కొమరోలు మండల రెండో విద్యాశాఖ అధికారి వెంకటరత్నం పాల్గొన్నారు.





## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 7)

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పుకోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని దారపనేని రాజేంద్ర, ధర్మపత్ని అన్నపూర్ణ దంపతుల ఏకైక కుమార్తె పవిత్ర, శ్రీనివాస్‌ల నిశ్చితార్థ వేడుకలు తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వితల కుమారస్వామి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మీడియా ప్రతినిధి దారపనేని నరేంద్ర, పామూరు ఆదిత్య రెసిడెన్షియల్ స్కూల్స్ కరస్పాండెంట్ గడ్డం వెంకటరత్నం, దారపనేని చిన్న చెన్నయ్య, దార పనేని కేశవరావు, నరసింహారావు, తిరి వీధి కేశవరావు, బాలకృష్ణ దంపతులు, హజరత్, గడ్డం రాజేంద్రప్రసాద్, దారపనేని వారి కుటుంబ సభ్యులు, బత్తిన వారి కుటుంబ సభ్యులు, చిరుకూరి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జెకె రెడ్డిని పరామర్శించిన ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 7)

నెల్లూరు మాజీ ఎమ్మెల్యే జేకే రెడ్డిని నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ మేరకు ఆయన నెల్లూరు నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలోని జేకే రెడ్డి నివాసానికి చేరుకొన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి జేకే రెడ్డి ఆరోగ్య క్షేమ సమాచారంను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జెకే రెడ్డిని పరామర్శించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, మల్లు సుధాకర్‌రెడ్డి, పి కోటేశ్వర్‌రెడ్డి, పాశం శ్రీనివాస్ సీహెచ్ హరిబాబు యాదవ్, పాలకీర్తి రవికుమార్, కల్లూరు లక్ష్మీరెడ్డి, స్వర్ణ ప్రసాద్, కొండేటి నరసింహరావు, తదితరులు ఉన్నారు.

## పొన్నలూరు తహసీల్దార్‌గా పుల్లారావు బాధ్యతలు స్వీకరణ

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 7)

పొన్నలూరు తహసీల్దార్‌గా యూ పుల్లారావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నలూరు మండలంలో రెవెన్యూ సంబంధమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని పలువురు అధికారులు తహసీల్దార్ పుల్లారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# కోతకు తరలిస్తున్న ఆవులను పట్టుకున్న బీజేపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 7)
మండలంలోని కుమ్మరం కట్ట సమీపంలో విజయవాడ నుంచి అనంతపురం వైపు తరలిపోతున్న కంటైనర్‌లోని 60 ఆవులను గిద్దలూరు బిజెపి నాయకులు రక్షించారు. అనుమానాస్పద స్థితిలో కంటైనర్‌ను ఆపి తనిఖీ చేయడంతో కంటైనర్‌లో 60కి పైగా ఆవులు ఉన్నాయి. పోలీసుల సహాయంతో ఆవులను మార్కెట్ యార్డుకు తరలించారు. రవాణాలో గాయపడిన ఆవులకు పశువైద్యులతో చికిత్స చేయించారు. ఆవులను రక్షించిన బిజెపి నాయకులను గోమాత భక్తులు, హిందూ సంఘాలు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే కందులను కలిసిన నూతన తహశీల్దార్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 7)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని ఆయన నివాసంలో తహశీల్దార్ చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఆయన నేడు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా మార్కాపురం మండలంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రజా సమస్యల కోసం వచ్చే ప్రతి అర్జీని పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యేకు తెలిపారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యం పై ఉచిత శిక్షణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వ బాలికల ఐటీఐ కళాశాల, ఒంగోలులో ఈనెల 12వ తేదీ నుంచి ఎనిమిది రోజులు పాటు(8), జనరేట్ యువర్ బిజినెస్ (జీవైబీ), స్టార్ట్ యువర్ బిజినెస్ పై (ఎస్‌వైబీ) ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు జె.రవి తేజ యాదవ్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ప్రకాశం జిల్లా తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషణ్ సంయుక్తంగా జరిపే ఈ శిక్షణకు ఎనిమిదో తరగతి పాస్ ఆర్ ఫెయిల్ విద్యార్హత ఉన్న, 18 నుంచి 40 సంవత్సరాల వయసు ఉన్న యువతీ, యువకులు ఏదైనా వ్యాపారం ప్రారంభించాలానే, ఆసక్తి, ఆలోచన కలిగిన వారు దరఖాస్తు చేయాలని కోరారు. వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు, ఔత్సాహిక పారిశ్రామికవేతగా ఎదగడానికి కావల్సిన మెళుకువలు, వ్యాపారం చేసుకునేందుకు కావల్సిన విధి, విధానాలు అనే అంశంపై శిక్షణ, వ్యాపార అభివృద్ధిలో మార్కెటింగ్, కొనుగోలు, స్టాక్ నియంత్రణ, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపార ప్రణాళిక, ఉత్పాదక అంశాలపై అవగాహనకు కల్పిస్తామని చెప్పారు. శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ ఇస్తామన్నారు. ఇతర వివరాలకు 9160797311, 7989244381 నెంబర్లను కోఆర్డినేటర్లను సంప్రదించాలన్నారు.

# ఏఎస్‌పేట మండల తహసీల్దార్‌గా డి శివరామకృష్ణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 7)
నెల్లూరు జిల్లా ఏఎస్పేట మండల తహసీల్దార్‌గా డి.శివరామకృష్ణ నూతనంగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజల భూ సమస్యలు, మా దృష్టికి తీసుకొని వచ్చిన పిదప త్వరితగతిన పరిష్కరిస్తామని మీడియా ముఖంగా తెలిపారు.

# వర్కింగ్ మహిళల పెంపు పై పార్లమెంటులో ప్రశ్నించిన మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)
దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు రంగాల్లో ఉద్యోగం, శిక్షణలో పనిచేసే వర్కింగ్ వ్యక్తులు వివరాలు, మహిళల పెంపుదలకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ఖర్చుచేసిన నిధులు, లబ్దిదారులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయక మంత్రి సుశ్రీ శోభ కరంద్లజీ సమాధానమిస్తూ ప్రతి ఏడాది కేంద్ర గణాంక , కార్యక్రమాల నిర్వహణ శాఖ ఉపాధి, నిరుద్యోగంపై సర్వే జరుపుతుందని, చివరి వార్షిక నివేదిక ప్రకారం దేశంలో 15 ఏళ్లు దాటిన పనిచేసే వ్యక్తుల శాతం ఆంధ్రప్రదేశ్ లో 2017-18 లో వున్న 57.2 శాతం 2022-23 లో 58.6 శాతానికి పెరిగిందని, 2022-23లో సిక్కింలో అత్యధికంగా 74.0 శాతం ఉండగా, హర్యానాలో అత్యల్పంగా 44.9 శాతం వున్నదని తెలిపారు. దేశం, ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాలలో పనిచేసే మహిళల పెంపుదలకు పీఎం ముద్ర యోజన, స్టాండ్ అప్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా, ఉమెన్ ఇన్ సైన్సు ఇంజనీరింగ్, ప్రొమొటింగ్ ఆపర్చునిటీస్ ఫర్ విమెన్ ఇన్ రీసెర్చ్, పి.యం.ఉపాది కల్పన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీన్ కౌసల్య యోజన, మహాత్మగాంధి జాతీయ ఉపాది హామీ, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన నేషనల్ అర్బన్ లైవ్లీ హూడ్స్ మిషన్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ సంస్థలు మొదలగు పథకాలు, కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయుచున్నదని, వీటి ద్వారా మహిళల ఉపాధి, నైపుణ్యత తదితర అవకాశాల గత ఐదేళ్ల నుంచి గణనీయంగా పెరుగుచున్నాయని తెలిపారు. పనిచేసే మహిళల ఉపాధి పెంపుకు మహిళా పారిశ్రామిక శిక్షణా సంస్థలు, జాతీయ వృత్తి శిక్షణ సంస్థలు, ప్రాంతీయ వృత్తి శిక్షణ సంస్థల ద్వారా వారికి శిక్షణ ఇవ్వబడుచున్నదని, పనిచేసే 4 కోట్ల యువతకు ఉపాధి, నైపుణ్యత తదితర అవకాశాల కల్పనకు 2024-25 బడ్జటులో కేంద్ర రూ. 2 లక్షల కోట్లు ప్రకటించిందని కేంద్ర మంత్రి తెలిపారు.

# ఏడో రోజు తల్లిపాల వార్షికోత్సవాలు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 7)
మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయితీ లోని అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు ఏడో రోజు చివరిరోజు కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రత గురించి సీజనల్ వ్యాధుల గురించి సూపర్ వైజర్ యం జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హత కల్గిన కౌలు రైతులు కౌలు కార్డులు పొందడం ఒక వరం



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 7)
మండల రెవెన్యూ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారి జ్వాలా నరసింహ రావు మరియు మండల వ్యవసాయ శాఖ అధికారి సి.హెచ్.వెంకటేష్ రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ సిబ్బందితో సిసిఆర్‌సి కౌలు కార్డులపై, ఖరీఫ్ 2024 ఈ పంట నమోదు పై సమావేశం ఏర్పాటు చేశారు. మండల రెవెన్యూ అధికారి జ్వాలా నరసింహ రావు మాట్లాడుతూ భూ హక్కు కల్గిన రైతులు వద్ద పంట సాగు చేసే ప్రతి యొక్క కౌలు రైతు కౌలు కార్డుకు దరఖాస్తు చేసుకుంటే వీఆర్‌వో లు పత్రాలను, పొలాలను పరిశీలించి పంట సాగు కౌలు పత్రం అందజేస్తారని తెలిపారు. అలాగే మండల వ్యవసాయ అధికారి సి. హెచ్. వెంకటేష్ మాట్లాడుతూ, పంట సాగు చేసే కౌలు రైతుల కు కౌలు కార్డు ఒక గొప్ప వరం అని తెలిపారు. పొలాలను కౌలుకు తీసుకొని పంటలు సాగు చేసే అర్హత కల్గిన కౌలు రైతు కౌలు కార్డు పొందడం వలన ప్రభుత్వ మద్దత్తు ధరకు పంట కొనుగోలు,పంటల భీమా, బ్యాంకు రుణాలు పొందడం వంటి మొదలగు పథకాలకు అర్హత పొందవచ్చునని తెలిపారు. అలాగే ఖరీఫ్ 2024 సంవత్సర రైతులు సాగు చేసే ప్రతి యొక్క పంటలను ఈ పంట నమోదు ప్రక్రియ మొదలైందని, పంట నమోదు జాయింట్ అజమోషీ పద్ధతిలో విఆర్‌వో, విఏఏ, వియస్ ఏలు క్షేత్ర పరిశీలన తర్వాత పంట పొలాలను చూసి నమోదు చేస్తారని, రైతులందరూ తమ గ్రామ రైతు సేవ కేంద్ర గ్రామ వ్యవసాయ శాఖ సిబ్బందిని, రెవెన్యూ సిబ్బంది సంప్రదించగలరని వ్యవసాయ శాఖ అధికారి తెలియజేశారు.

# అక్రమ వెంచరును తొలగించండి

## బీఎస్పీ కనిగిరి ఇంచార్జ్ డాక్టర్ తాతపూడి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 7)
కనిగిరి పాతూరు మంగలమాన్యంలో సర్వే నెంబర్ 488లో అక్రమ వెంచరును వేస్తున్న షేక్ బాబుద్దీన్‌పై రెవెన్యూ ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, అదే విధంగా వెంచరును తొలగించాలని బహుజన సమాజ్ పార్టీ కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ తాతపూడి ప్రభుదాస్ కనిగిరి తహసీల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం డాక్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ గతంలో డిఆర్‌డిఏ చెక్ డ్యామును నిర్మించారని అప్పట్లో డిప్యూటీ తహసీల్దార్‌గా కనిగిరిలో విధులు నిర్వహిస్తున్న బాబుద్దీన్ తన అనుచరులతో జెసిబిలను ఉపయోగించి చెక్ డ్యామ్ ను పగుల కొట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ రికార్డుల ప్రకారం 488 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిగా నమోదై ఉందన్నారు. బాబుద్దీన్‌కు సబ్ రిజిస్టర్ ఆఫీసులో భూమి రిజిస్ట్రేషన్ కాకపోయినా ఆన్లైన్లో తన పేరు నమోదు కాకపోయినా, ఎన్‌ఓసి లేకుండా నగర పంచాయతీ అప్రూవల్ లేకుండా ప్రవేశించి అదే సర్వే నెంబర్‌లో 35 సెంట్లు భూమి స్థిరాస్తి విక్రయ స్వాధీన అగ్రిమెంటు కలిగిన దాసరి బాబురావును భయాందోళనకు గురి చేయటం దారుణమని డాక్టర్ ప్రభుదాస్ అన్నారు. అక్రమ వెంచర్ విషయం కలెక్టర్, సీసీతో మాట్లాడగా వెంటనే స్పందించి కనిగిరి తహసీల్దార్‌తో మాట్లాడటం జరిగిందని కనిగిరి తహసీల్దార్ అక్రమ వెంచర్‌ను తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు డాక్టర్ ప్రభుదాస్ తెలిపారు. అక్రమ వెంచర్ తొలగింపునకు ఆదేశాలు జారీ చేసినందుకు కనిగిరి ఎమ్మార్వోకు బహుజన సమాజ్ పార్టీ కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ తాతపూడి ప్రభుదాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌ను కలసిన బీజేపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 7)
గిద్దలూరు అధికారిక పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణ ముఖ్య సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కోసం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు ఆదేశించాలని, బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, సగిలేరు వాగు అభివృద్ధికి నిధులు కేటాయిం చాలని, స్థానికంగా రైతులు పండిస్తున్న టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని, సైనిక స్కూల్ ఏర్పాటుకు కృషి చేయాలని, కోరారు. వీటి పరిష్కారం కోసం తప్పకుండా సహకరిస్తానని కలెక్టర్ సుముఖం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్ వలీ, షఫీ పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన నారును అందజేయాలి

## కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 7)
జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా గిద్దలూరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా తొలుత కొమరోలు మండలంలోని తాటిచర్ల మోటు వద్ద ఉన్న షేడ్‌నెట్ నర్సరీ లను తనిఖీ చేశారు. అక్కడ సాగు చేస్తున్న నర్సరీలో నారు పెంపకం, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ గురించిన వివరాలు తెలుసుకున్నారు. రైతులకు నాణ్యమైన నారును అందజేయాలని నర్సరీ యజమానులకు సూచించారు. అనంతరం గిద్దలూరు మండలం, మోడెంపల్లి వద్ద ఉద్యానశాఖ వారి నుంచి రాయితీ పొందిన వై. ఆర్. గ్రూప్స్ యఫ్.పి.ఒకి సంబంధించిన కలెక్షన్ సెంటర్‌ను పరిశీలించారు. ఆ కలెక్షన్ సెంటర్ నందు గల కూరగాయల సేకరణ, గ్రేడింగ్, మార్కెటింగ్ వంటి అంశాలను గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏ ఏ కూరగాయలను ఏఏ ప్రాంతాలకు మార్కెటింగ్ చేస్తున్నారో అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. అనంతరం గిద్దలూరులోని ఉద్యానశాఖ వారి ద్వారా రాయితీ పొందిన యాన్.జి.రంగా యఫ్.పి.ఒ కి సంబంధించిన కోల్డ్ రూమును పరిశీలించారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న రాయితీలను జిల్లా ఉద్యాన అధికారి, వై గోపీచంద్ వివరించారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ వెంట ఉద్యాన అధికారులు, పి. విష్ణుప్రియ, డి సాయిశ్వేత, తదితరులు పాల్గొన్నారు.






# మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

## మున్సిపల్ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్
## డ్రగ్స్ దుర్వినియోగం, దుష్పరిణామలు, నివారణపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 7)
మత్తు పదార్థాలు, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి డివిజన్ కేంద్రంలోని కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో నల్సా పథకం 2015, డ్రగ్స్ వాడకం - దుష్పరిణామలపై కనిగిరి మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జడ్జి కె.భరత్ చంద్ర నేతృత్వంలో బుధవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అత్యంత భయంకర వ్యసనమన్నారు. దీనిని తరిమికొట్టే బాధ్యత యువత విద్యార్థులపై ఉన్నదని పేర్కొన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వలన విచక్షణ కోల్పోతారని ఏమి చేస్తున్నారో అని కూడా వారికి తెలియదన్నారు. అక్రమ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన పరిణామాల గురించి బార్ అసోసియేషన్ మాజి అధ్యక్షులు న్యాయవాది పాశం పిచ్చయ్య అవగాహన కలిగించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు.15 సంవత్సరాల నుంచి 25 ఏళ్లలోపు యువత ఎక్కువగా మత్తుకు బానిసవుతున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయని, ప్రతి క్రైమ్ వెనక డ్రగ్స్ యొక్క ప్రభావం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిషోర్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, కాలేజీ యాజమాన్యం, తల్లిదండ్రులు, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బిట్రగుంట రైల్వే సెంటర్ అభివృద్ధిపై దృష్టి పెట్టండి

### ఎంపీ వేమిరెడ్డి

### కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు ఎంపీ వినతి
### అభివృద్ధి చేస్తే జిల్లాతో పాటు రాష్ట్రానికి ఆదాయం
### సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 7)



నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట రైల్వే సెంటర్‌ను అభివృద్ధి చేయాలని కోరుతూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కి విజ్ఞప్తి చేశారు. బుధవారం కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈ మేరకు నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట రైల్వే సెంటర్ ప్రాధాన్యాన్ని వివరిస్తూ లేఖ అందించారు. అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యతను అందులో వివరించారు. బ్రిటిష్ హయాంలో బిట్రగుంట రైల్వే స్టేషన్ కు చాలా ప్రాధాన్యత ఉండేదని, దక్షిణ భారతదేశంలో ఒక చారిత్రక పాత్ర పోషించిందన్నారు. గతంలో అన్ని మౌలిక సదుపాయాలు కలిగి చిన్న ఇంగ్లండ్‌గా ప్రసిద్ధి చెందిందని వివరించారు. దాదాపు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రైల్వే సెంటర్‌కు సంబంధించి ప్రస్తుతం 420 ఎకరాల భూమి అభివృద్ధి కోసం ఖాళీగా ఉందన్నారు. అదేవిధంగా జాతీయ రహదారి-16కి ఆనుకుని ఉన్న బిట్రగుంటలో కార్యాలయ భవనాలు, రైల్వే క్వార్టర్స్, మెయింటెనెన్స్ డిపో, తగినంత నీటి సరఫరా, మెడికల్ రిలీఫ్ వ్యాన్, ఆఫీసర్స్ రెస్ట్ హౌస్‌లు, డ్రైవర్లు మరియు గార్డుల కోసం రన్నింగ్ రూమ్‌లు, రైల్వే హెల్త్ యూనిట్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే కృష్ణపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మరియు రామాయపట్నం ఓడరేవులు బిట్రగుంట నుంచి కేవలం 20- 45 కి.మీ.ల దూరంలో ఉన్నాయని కేంద్ర మంత్రికి వివరించారు.

స్టీమ్ లోకోమోటివ్స్ ఉన్నకాలంలో బిట్రగుంట స్టేషన్ 24 గంటలూ పనిచేసేదని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు పేర్కొన్నారు. అన్ని వనరులు ఉన్న బిట్రగుంట రైల్వే సెంటర్‌ను అభివృద్ధి చేస్తే రైల్వేలకు మంచి ఆదాయం సమకూరడంతో పాటు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహాయపడుతుందని వివరించారు. చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీకి సంబంధించి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల యూనిట్‌ను బిట్రగుంటలో ఏర్పాటు చేయవచ్చని పేర్కొన్నారు. ఇన్ని వసతులు ఉన్న బిట్రగుంట రైల్వేసెంటర్‌ను పరిశీలించి సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సమిష్టి కృషితో సగర్వంగా సంపూర్ణ మద్దతుతో రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల పై చిలుకు, జిల్లాలో 36వేల పైచిలుకు క్రియాశీలక సభ్యత్వం నమోదు హర్షణీయం

### మీడియా సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు గునుకుల కిషోర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 7)







సమిష్టి కృషితో జనసైనికులు క్రియాశీలక సభ్యత్వం నమోదు హర్షణీయమని జనసేన నాయకులు గునుకుల కిషోర్ అన్నారు. బుధవారం నగరంలోని గోమతి నగర్ నందు గల జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తల క్షేమాన్ని ఆలోచించు కార్యకర్తల సంక్షేమన్నా ఆలోచించి పవన్ కళ్యాణ్ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభించిన క్రియాశీలక సభ్యత్వాన్ని ఒక మహా యజ్ఞంగా ముందుకు తీసుకెళ్ళిన జనసేన కార్యకర్తలకు, వీర మహిళలు, జనసేన నాయకులకు పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి కార్యకర్తని వెన్నుతట్టి ప్రోత్సహించి గ్రామాల్లో సైతం కనీసం 50 తగ్గకుండా సభ్యత్వాలు తగ్గకుండా జిల్లా పర్యవేక్షకులు జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ పర్యవేక్షణ మాకు ఆదర్శమన్నారు. ఎలక్షన్ల ముందే వచ్చినప్పటికీ తన సీనియార్టీతో నమోదులో జిల్లాలోనే ప్రథమ స్థానం లో నిలిచి 2000 సభ్యత్వాలు సాదించిన నూనె మల్లికార్జున యాదవ్, నెల్లూరు సిటీ గునుకుల కిషోర్, నెల్లూరు రూరల్ నుంచి కొత్తగా వచ్చిన నాగిశెట్టి మురళి, సర్వేపల్లి నియోజకవర్గం బోనులో ప్రసాద్, ఉదయగిరి నియోజకవర్గం నుంచి కాశీ, 1000 సభ్యత్వాలు దాటిన నలుగురు, వీర మహిళ వాణి భవానితో సహా 500 దాటిన 9 మంది ఇలా 571 మంది కార్యకర్తల సమిష్టి కృషి ఇది అన్నారు. ప్రతి ఒక్కరూ భాధ్యతగా మహా యజ్ఞంలా గత సంవత్సరంలో 9500 నిలిచిన క్రియాశీలకు సభ్యత్వాన్ని దాదాపుగా నాలుగింతలు రెట్టింపు 36000గా చేసిన ప్రతి కార్యకర్తకూ, ప్రతి వీర మహిళలకు, ప్రతి నాయకులకూ కూడా ఈ విజయానికి కారణమన్నారు. 12 లక్షల కుటుంబ సభ్యులతో ఒక పెద్ద జనసేన కుటుంబం ఏర్పడడానికి కారణమైన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు, పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్, ఐటి వింగ్ అధ్యక్షులు మిరియాల శ్రీనివాస్, నెల్లూరు జిల్లా ఐటి కో ఆర్డినేటర్ నక్కల శివకృష్ణ, చైతన్యలు ఈ విజయానికి కారుకులయిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో నూనె మల్లికార్జున యాదవ్, జమీర్, లాయర్ శ్రీరామ్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నెల్లూరు రానున్న పూర్వ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 7)
భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు నెల్లూరు పర్యటన ఖరారైనట్లు పూర్వ ఉపరాష్ట్రపతి కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పర్యాయం రెండు సార్లు ఆయన నెల్లూరులో పర్యటించనున్నారని తెలిపారు. స్వర్ణభారత్ ట్రస్ట్ 23 ఏళ్ళ సేవా ప్రస్థానం సహా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు. ఆగస్టు 8 గురువారం విమానమార్గంలో తిరుపతి, అక్కడ నుంచి రైలు మార్గంలో పూర్వ ఉపరాష్ట్రపతి నెల్లూరు చేరుకుంటారు. ఆగస్టు 9 శుక్రవారం గూడూరులోని డి.ఆర్.డబ్ల్యూ. కాలేజ్‌లో ఏ శ్యామ్ సుందర్‌రెడ్డి, డాక్టర్ సి రాధాకృష్ణరెడ్డి విగ్రహాలను ఆవిష్కరించటంతో పాటు డాక్టర్ సిఆంర్‌రెడ్డి జీవన ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఆగస్టు 10 శనివారం నెల్లూరు స్వర్ణభారత్ ట్రస్ట్ అడ్మిన్ బ్లాక్ పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం రైలు మార్గంలో చీరాల బయలుదేరి వెళతారు. చీరాల, గుంటూరు, విజయవాడల్లో జరిగే వివిధ కార్యక్రమాల్లో ముప్పవరపు వెంకయ్యనాయుడు పాల్గొని ఆగస్టు 14 బుధవారం రైలు మార్గంలో తిరిగి నెల్లూరు చేరుకుంటారు. ఆగస్టు 15 గురువారం అక్షర విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో ముఖ్య అతిథిగా ప్రసంగిస్తారు. ఆగస్టు 16 శుక్రవారం నెల్లూరు టౌన్ హాల్‌లో జరిగే శ్రీ పోలూరి హనుమజ్జానకీ రామశర్మ శతజయంతి ఉత్సవాలను ప్రారంభిస్తారని తెలిపారు. ఆగస్టు 17 శనివారం భారతదేశ ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్‌తో కలిసి స్వర్ణభారత్ ట్రస్ట్ 23 ఏళ్ళ సేవా ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాలన్నింటినీ పూర్తి చేసుకుని ఆగస్టు 19న హైదరాబాద్ బయలుదేరి వెళ్ళనున్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 7)
దోర్నాల ప్రాజెక్టు పరిధిలోని మండలంలోని సుంకేసుల గ్రామంలోని 4 అంగన్వాడి కేంద్రలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ శ్రావణి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు దివ్య ఔషధంతో సమానమని తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎఫ్ఎల్ఎం జిల్లా కోఆర్డినేటర్ ఎం సుబ్బారావు మాట్లాడుతూ విద్యా విధానంలో నూతనంగా వచ్చిన మార్పులు పూర్వ ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యతాను, అంగన్వాడి కేంద్రంలో ఎటువంటి కృత్యాల ద్వారా విద్యను అందిస్తున్నారో వివరించి, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కార్యదర్శి టి మౌనిక, ఎంఎల్ హెచ్ పి శ్రావణి, అంగన్వాడి కార్యకర్తలు, బి భారతి, యు నాగరత్నమ్మ, జి స్రవంతి, జి కొండమ్మ, జి జయంతి, జె రాజ్యలక్ష్మి, ఆశ వర్కర్లు, బాలింతలు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ చేనేత కార్మికుడు యెర్రా మునికృష్ణయ్యకు ఘన సత్కారం



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 7)
తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలం, చావాలి లింగమనాయుడుపల్లిలో జాతీయ చేనేత దినోత్సవం ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ చేనేత కార్మికుడు యెర్రా మునికృష్ణయ్య ను చేనేతలు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గులపల వెంకటరమణయ్య మాట్లాడుతూ భారతీయ సంప్రదాయ వృత్తి చేనేతను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు. జాతీయ చేనేత నాయకులు గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ చేనేత సమస్యల పరిష్కారం కొఱకు,చేనేత కార్మిక సంఘాలు, సహకార సంఘాల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి, చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొఱకు కృషి చేయాలని అన్నారు.చేనేత సహకార సంఘాలు ఎన్నికలు జరిపించాలని,ఆప్ కో అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీలగ రేవతి,జి మల్లీశ్వరి,సజ్జ విజయభాస్కర్,గులపల చంద్ర శేఖర్,యెర్రా ముని చంద్రయ్య, సజ్జ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆథార్ సెంటర్‌ను ప్రారంభించిన టీడీపీ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 7)
ప్రజలకు విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 12 ప్రభుత్వ ఆధార్ సెంటర్లను ఎంపిక చేసింది. వాటిలో మొదటి సెంటర్‌ను బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నందు టీడీపీ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌ఛార్జి, మాజీ జడ్పీటీసీ కందుల రామిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధానకార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, టీడీపీ వాణిజ్య విభాగం కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖరరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దువ్వూరు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆదాల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 7)



నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1వ డివిజన్ నాల్గవ మైలు సెంటర్ అశోక్ నగర్ చెందిన సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి దువ్వూరు మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి కుమారుడు దువ్వూరు సుజిత్ కుమార్ రెడ్డి పరామర్శించి ఆయన మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని, అన్నివిధాల అండగా ఉంటానని సుజిత్ కుమార్ రెడ్డికి ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు భరోసా ఇచ్చారు. మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 1వ డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్, స్థానిక వైసీపీ నాయకులు యనమల హరి యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు స్వర్ణ వెంకయ్య, పి కోటేశ్వరరెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, పాలకుర్తి రవికుమార్, ఎన్ శ్రీధర్, యండి ఇక్బాల్ , సిహెచ్ సూరిబాబు, శశి, మార్కెట్ శ్రీను, తదితరులు ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com